# జనరల్ స్టడీస్

## జనరల్ సైన్స్ – జీవశాస్త్రం

# ప్రతిభ

★ సమవిభజనలో కేంద్రక విభజన జరిగే సమయంలో సంభవించే వివిధ దశలను తెలిపే క్రమపద్ధతికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
ఎ) ప్రథమ దశ, చలన దశ, మధ్య దశ, అంత్య దశ
బి) ప్రథమ దశ, మధ్య దశ, చలన దశ, అంత్య దశ
సి) అంత్య దశ, ప్రథమ దశ, చలన దశ, మధ్య దశ
డి) ప్రథమ దశ, అంత్య దశ, మధ్య దశ, చలన దశ
జవాబు: బి

# శబ్దాలను ఊహించుకునే రుగ్మత పేరేంటి..?



రచయిత
కొర్లాం సాయి వెంకటేష్
విషయ నిపుణులు

**1.** కింది అంశాలను సరిగా జత చేయండి

| జాబితా – ఎ | జాబితా – బి |
|---|---|
| i) డెస్మాలజీ | a) కలప గురించి అధ్యయనం |
| ii) సైటాలజీ | b) నిద్ర గురించి అధ్యయనం |
| iii) జైలాలజీ | c) కీళ్లకు సంబంధించిన అధ్యయనం |
| iv) సోమ్నాలజీ | d) కణాల గురించి అధ్యయనం |

ఎ) i-c; ii-d; iii-a; iv-b బి) i-d; ii-c; iii-b; iv-a
సి) i-a; ii-c; iii-b; iv-d డి) i-d; ii-a; iii-b; iv-c

**2.** సార్స్ వ్యాధికి కారణమైన వైరస్ ఏది?
ఎ) కరోనా వైరస్ బి) ఎడినో వైరస్
సి) ఎక్యూట్ వైరస్ డి) పల్మో వైరస్

**3.** ఆస్టిగ్మాటిజమ్ (అసమదృష్టి) ని సరిచేయడానికి వాడే కటకం ఏది?
ఎ) పుటాకార కటకం బి) కుంభాకార కటకం
సి) స్థూపాకార కటకం డి) సమతల దర్పణం

**4.** దేహంలో అతిచిన్న ఎముక మన శరీరంలోని ఏ భాగంలో ఉంటుంది?
ఎ) నాసిక బి) మధ్య చెవి
సి) వెలుపలి చెవి డి) లోపలి చెవి

**5.** 'పెర్నీషియస్ ఎనీమియా' కింది ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతుంది?
ఎ) విటమిన్ K బి) విటమిన్ $B_9$
సి) విటమిన్ $B_6$ డి) విటమిన్ $B_{12}$

**6.** కిందివాటిలో స్టెరాయిడ్ హార్మోన్ కానిదేది?
ఎ) ఈస్ట్రోజన్ బి) కార్టిసోల్
సి) థైరాక్సిన్ డి) ప్రొజెస్టిరాన్

**7.** మహిళల్లో ప్రత్యేకమైన కంఠ ధ్వనికి కారణమైన హార్మోన్ ఏది?
ఎ) ఈస్ట్రోజన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్

**8.** 'లైగర్' అనే సంకర సంతానం కింది ఏ జీవుల మధ్య జన్మించింది?



ఎ) మగ గాడిద, ఆడ గుర్రం
బి) మగ గుర్రం, ఆడ గాడిద
సి) ఆడ సింహం, మగ పులి
డి) ఆడ పులి, మగ సింహం

**9.** స్త్రీలలో అండం జీవితకాలం ఎంత?
ఎ) 24 గంటలు బి) వారం రోజులు
సి) 12 గంటలు డి) నెల రోజులు

**10.** 'యూజినోల్' అనే పదార్థం కింది ఏ మొక్కకు చెందిన క్రియాశీల పదార్థం?
ఎ) యాలకులు బి) లవంగాలు
సి) జీలకర్ర డి) ధనియాలు

**11.** ప్రోటీన్ల సంశ్లేషణలో సాయపడే కణాంగం రైబోసోమ్‌ల సమూహాన్ని ఏమని పిలుస్తారు?
ఎ) కోలీజోమ్‌లు బి) పాలీపెప్టైడ్
సి) పాలీజోమ్‌లు డి) పాకీనీమా

**12.** ఎర్ర సముద్రం ఎరుపు వర్ణంలో ఉండటానికి కింది ఏ తరగతికి చెందిన శైవలం కారణం?
ఎ) ఎరుపు వర్ణ శైవలాలు
బి) గోధుమ వర్ణ శైవలాలు
సి) డయాటమ్‌లు డి) నీలిఆకుపచ్చ శైవలాలు

**13.** వివిధ ప్రాంతాలకు అతివేగంగా వ్యాపించే లక్షణం కలిగిన వ్యాధులను వ్యాధిశాస్త్ర (పెథాలజీ) పరిభాషలో సాంకేతికంగా ఏమని పిలుస్తారు?
ఎ) స్పొరాడిక్ వ్యాధులు బి) ఎండెమిక్ వ్యాధులు
సి) ఎపిడెమిక్ వ్యాధులు డి) పాండెమిక్ వ్యాధులు

**14.** కిందివాటిలో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులేవి?
i) మెదడువాపు వ్యాధి ii) చికన్ గున్యా
iii) ఆటలమ్మ iv) అతినిద్ర వ్యాధి
ఎ) i, ii మాత్రమే బి) ii, iii మాత్రమే
సి) i, iv మాత్రమే డి) iii, iv మాత్రమే

**15.** AIDS వ్యాధికి కారణమైన HIV లో ఉండే జన్యుపదార్థం ఏది?
ఎ) DNA బి) RNA
సి) DNA, RNA డి) HNA

**16.** కింది జంతువుల్లో కలిగే వ్యాధులను వాటికి కారణమైన వ్యాధికారకాలతో జతపరచండి.

| వ్యాధి | వ్యాధి కారకం |
|---|---|
| i) గాలికుంటు వ్యాధి | a) పక్షీనియా వైరస్ |
| ii) కౌపాక్స్ | b) పికార్నా వైరస్ |
| iii) కేటిల్ ప్లేగ్ | c) రోటా వైరస్ |
| iv) మార్క్స్ వ్యాధి | d) మోర్‌బిల్లీ వైరస్ |

ఎ) i-a; ii-b; iii-d; iv-c బి) i-d; ii-c; iii-b; iv-a
సి) i-c; ii-d; iii-a; iv-b డి) i-b; ii-a; iii-d; iv-c

**17.** నేత్రదానం చేసిన వ్యక్తి మరణించిన తర్వాత ఎంత సమయంలో అతడి నుంచి కార్నియాను సేకరిస్తారు?
ఎ) మరణించిన 6 గంటల తర్వాత
బి) మరణించిన 12 గంటల తర్వాత
సి) మరణించిన 6 గంటల్లోపు
డి) మరణించిన 12 గంటల్లోపు

**18.** కిందివాటిలో సత్య ప్రవచనాలేవి?
i) పుట్టుకతోనే గుండె నొప్పితో బాధపడుతున్న చిన్న పిల్లలను 'బ్లూ బేబీస్' అంటారు.
ii) సిరల్లో కంటే ధమనుల్లో రక్తపీడనం అధికంగా ఉంటుంది.
iii) గుండె నుంచి రక్తం శరీరంలో దూరంగా ప్రవహించే కొద్దీ పీడనం తగ్గుతుంది.
ఎ) i, ii మాత్రమే బి) ii, iii మాత్రమే
సి) i, iii మాత్రమే డి) i, ii, iii

**19.** తల, మెడ, చేతుల నుంచి మలిన/ చెడు రక్తాన్ని గ్రహించి గుండెలోని కుడి కర్ణిక భాగానికి చేరవేసే రక్తనాళం ఏది?
ఎ) పూర్వ మహాసిర బి) అధో మహాసిర
సి) పుపుస సిర డి) హృదయ సిర

**20.** రక్తఫలకికల జీవిత కాలం సుమారుగా ఎంత?
ఎ) 120 రోజులు బి) 10 రోజులు
సి) 120 గంటలు డి) 10 గంటలు

**21.** ఎర్ర రక్తకణాలను ఉత్పత్తి చేయడంలో వాటి ఉత్పత్తి కేంద్రమైన ఎముక మజ్జ విఫలమైన సందర్భాల్లో కింది ఏ వ్యాధిగా దాన్ని వైద్యులు నిర్ధారిస్తారు?
ఎ) ఎప్లాస్టిక్ ఎనీమియా బి) ఎథెరోస్క్లిరోసిస్
సి) ల్యుకేమియా డి) హీమోఫీలియా

**22.** కిందివాటిలో అమ్మోనోటెలిక్ జీవులు ఏవి?
i) మొలస్కా జీవులు ii) రొయ్య
iii) సిల్వర్ ఫిష్ iv) బల్లులు
ఎ) i, iii మాత్రమే బి) i, ii మాత్రమే
సి) i, iv మాత్రమే డి) iii, iv మాత్రమే

**23.** మూత్రనాళికలో భౌమన్ గుళిక భాగంలో సూక్ష్మ గాలన ప్రక్రియ జరుగుతుంది. అయితే మానవ శరీరంలో ప్రతిరోజూ సూక్ష్మగాలనం జరిగే నీటి పరిమాణం సుమారుగా ఎంత?
ఎ) 75 లీటర్లు బి) 5 లీటర్లు
సి) 175 లీటర్లు డి) 2 లీటర్లు

**24.** కేంద్ర నాడీవ్యవస్థ మానవుల్లో సక్రమంగా పనిచేయకపోవడం వల్ల మిథ్యా దృశ్యాలను, శబ్దాలను ఊహించుకునే రుగ్మతను శాస్త్రీయంగా ఏమని పిలుస్తారు?
ఎ) అల్జీమర్స్ బి) మెనింజైటిస్
సి) పార్కిన్‌సన్ డి) స్కిజోఫ్రెనియా

**25.** కిందివాటిలో ప్లాస్మా పొరను ఏర్పరిచే ప్రధాన అనుఘటకాలు ఏవి?
i) ప్రోటీన్లు ii) లిపిడ్లు iii) DNA iv) RNA
ఎ) i, ii మాత్రమే బి) iii, iv మాత్రమే
సి) i, iii మాత్రమే డి) ii, iv మాత్రమే

**26.** మెండల్ ప్రతిపాదించిన అనువంశికతా సూత్రాలు ఏవి?
i) బహిర్గత సూత్రం ii) అలీనతా సూత్రం
iii) జన్యు స్వతంత్ర వ్యూహన సిద్ధాంతం
iv) జన్యు సహలగ్నత
ఎ) i, ii మాత్రమే బి) ii, iii మాత్రమే
సి) i, ii, iv మాత్రమే డి) i, ii, iii మాత్రమే

**27.** మొక్కల్లో వాయుగత భాగమైన పత్రం ప్రధానమైన విధులు ఏవి?
i) వాయు వినిమయం జరపడం
ii) కిరణజన్య సంయోగ క్రియ జరపడం
iii) బాష్పోత్సేకం
ఎ) i, iii మాత్రమే బి) ii, iii మాత్రమే
సి) i, ii, iii డి) i, ii మాత్రమే

**28.** కింది పేర్కొన్న ఏ మొక్కలో అతి పెద్ద శాఖీయ మొగ్గను గుర్తించవచ్చు?



ఎ) కాలీఫ్లవర్
బి) క్యాబేజీ
సి) మర్రిచెట్టు
డి) అరటి చెట్టు

**29.** 'టోడ్ స్టూల్స్' అనేవి...?
ఎ) విషపూరితమైన పుట్టగొడుగులు
బి) అరుదైన ఆర్కిడ్ పుష్పజాతులను కలిగి ఉండే వృక్ష సముదాయాలు
సి) పోషకాలు కలిగి ఉండే బ్రయోఫైట్లు
డి) వనాల్లో లభ్యమయ్యే సహజమైన మత్తును కలిగించే ఆవృత బీజాల సముదాయాలు

**30.** మానవుడిలో జారుడు కీళ్లుండే భాగానికి ఒక ఉదాహరణ?
ఎ) మోచెయ్యి బి) మోకాలు
సి) వెన్నెముక డి) పైదవడ

**31.** మానవ శరీరంలో రెండో అతి పెద్ద గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) పిత్తాశయం డి) పిట్యూటరీ గ్రంథి

**32.** చిన్నపేగులో జరిగే జీర్ణక్రియకు సంబంధించి సరైన వాక్యాలేవి?
i) ఆంత్రరసం ఇక్కడే ఉత్పత్తి అవుతుంది.
ii) ఎంటిరోకైనేజ్, పెప్టిడేజ్, సుక్రేజ్, లైపేజ్ లాంటి ఎంజైమ్‌లు చిన్నపేగులోనే ఉత్పత్తి అవుతాయి
iii) చిన్నపేగులో ఆహారం సంపూర్ణంగా జీర్ణం అవుతుంది
ఎ) i, ii మాత్రమే బి) ii, iii మాత్రమే
సి) i, iii మాత్రమే డి) i, ii, iii

**33.** కిందివాటిలో కణాంతర జీర్ణక్రియను ప్రదర్శించే జీవులు ఏవి?
i) అమీబా ii) బ్యాక్టీరియా
iii) పక్షులు iv) వృక్షాలు
ఎ) i, ii మాత్రమే బి) iii, iv మాత్రమే
సి) i, iv మాత్రమే డి) i, ii, iii, iv

**34.** కిందివాటిలో మానవుడిలో కొరికే దంతాలుగా పేర్కొన దగినవి ఏవి?
ఎ) రదనికలు బి) కుంతకాలు
సి) చర్వణకాలు డి) అగ్రచర్వణకాలు

**35.** కిందివాటిలో ఏ వర్గానికి చెందిన జీవుల్లో నాళరూప హృదయాలు వ్యవస్థితమవుతాయి?
ఎ) సిలెంటిరేటా బి) కార్డేటా
సి) ఆర్థ్రోపోడా డి) మొలస్కా

**36.** విద్యుత్ రసాయన ప్రవాహ రూపంలో ప్రచోదనాలను సరఫరా చేసే ప్రత్యేకమైన కణాలు ఏవి?
ఎ) ఆస్టియోసైట్లు బి) కాండ్రియోసైట్లు
సి) స్పోరోసైట్లు డి) న్యూరాన్లు

**37.** స్నాయు బంధనాల్లో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) కొల్లాజెన్ బి) ఫైబ్రిన్
సి) మయోసిన్ డి) కెరాటిన్

**38.** కిందివాటిలో క్రొమాటిన్ పదార్థానికి సంబంధించి సరైన వాక్యాలు ఏవి?
i) దీన్ని హాఫ్‌మీస్టర్ అనే శాస్త్రవేత్త కనుక్కున్నారు.
ii) ఇవి కేంద్రకంలో ఉంటాయి.
iii) దారాల లాంటి నిర్మాణాలతో కేంద్రకంలో ఇవి క్రొమాటిన్ వలగా కనిపిస్తుంటాయి.
ఎ) i, ii మాత్రమే బి) ii, iii మాత్రమే
సి) i, iii మాత్రమే డి) i, ii, iii

**39.** రైబోజోమ్‌ల ఉత్పత్తి కేంద్రంగా పేర్కొనదగిన కణాంగ భాగం ఏది?
ఎ) ప్లాస్మా పొర బి) కణ అంతర్జీవ ద్రవ్యజాలం
సి) కేంద్రకాంశం డి) గాల్జీ సంక్లిష్టం

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1–ఎ | 9–ఎ | 17–సి | 25–ఎ | 33–ఎ |
| 2–ఎ | 10–బి | 18–డి | 26–డి | 34–బి |
| 3–సి | 11–సి | 19–ఎ | 27–సి | 35–సి |
| 4–బి | 12–డి | 20–బి | 28–బి | 36–డి |
| 5–డి | 13–సి | 21–ఎ | 29–ఎ | 37–ఎ |
| 6–సి | 14–ఎ | 22–బి | 30–సి | 38–డి |
| 7–ఎ | 15–బి | 23–సి | 31–బి | 39–సి. |
| 8–డి | 16–డి | 24–డి | 32–డి | |

# ప్రవేశాలు

## పద్మావతి విశ్వవిద్యాలయం

తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (దూరవిద్య కేంద్రం) 2017 - 18 విద్యా సంవత్సరానికి కింది కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ (జువాలజీ, మ్యాథమెటిక్స్), ఎంఏ (ఇంగ్లిష్, తెలుగు, మ్యూజిక్, ఉమెన్స్ స్టడీస్), ఎల్ఎల్ఎం.
★ పీజీ డిప్లొమా కోర్సులు: ఫ్యామిలీ అండ్ హెల్త్ కౌన్సెలింగ్, ప్రీస్కూల్ ఎడ్యుకేషన్, పబ్లిక్ రిలేషన్స్, అప్లికేషన్ సాఫ్ట్‌వేర్.
★ అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ డిప్లొమా కోర్సులు: మ్యూజిక్ (సంకీర్తన, వర్ణం, అన్నమయ్య అంతరంగం).
అర్హత: పదోతరగతితోపాటు సంగీత పరిజ్ఞానం అవసరం.
★ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
★ చివరి తేదీ: *16 ఆగస్టు*
★ వెబ్‌సైట్: **www.spmvv.ac.in**

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net